ఉమ్మడి కోటగిరి పోతంగల్ మండలాల్లో గురువారము మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సుడిగాలి పర్యటన చేశారు. కోటగిరి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శోభయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అనంతరం పోతంగల్ మండలం కల్లూరు గ్రామంలో గ్రామ పెద్ద శ్రీనివాసరెడ్డి,యువకుడు వెంకటేష్,మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డిలను కలిసి ఆత్మీయంగా పలకరించారు.పోతంగల్ చెక్ పోస్ట్ లో 20మంది మైనారిటీ యువకులు బాజిరెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పుకుని బీ ఆర్ ఎస్ లో చేరారు.సుంకిని గ్రామంలో మాజీ ఎంపీటీసీ సాయిలును బాజిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ... కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అన్నివేళలా కార్యకర్తలకు తాను అండగా ఉంటానని స్థానికంగా ఏ ఇబ్బంది తలెత్తినా తనను సంప్రదించాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని నియోజకవర్గ ప్రజలు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా క్షేత్రస్థాయిలో బీ ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ నాయకులు జుబేర్, ఎలమంచిలి శ్రీనివాసరావు,సాయిబాబా,మండల నాయకులు సూదం నవీన్, డాక్టర్ ఎంఏ హకీమ్, తేల్ల రవికుమార్, మోరే కిషన్,ఆరిఫ్,దిలీప్ పటేల్,నీల్ సింగ్,బేగరి మారుతి,అజ్మీరా కిషన్ ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మౌలిక వసతుల బలోపేతం.. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు!

- వనపర్తి సర్కిల్ కార్యాలయంలో అదనపు గది ప్రారంభం
- అమరచింత ఎస్సైగా శేఖర్‌రెడ్డి బాధ్యతల స్వీకారం.
- విధుల్లో రాజీ వద్దన్న ఎస్పీ సునీతారెడ్డి

వనపర్తి,అక్టోబరు 22 (ప్రజాక్షేత్రం):

పోలీసు శాఖలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు జిల్లా ఎస్పీ డి.సునీతారెడ్డి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో అధికారులు, సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

వనపర్తి సర్కిల్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన అదనపు గదిని రాత్రి ఎస్పీ ప్రారంభించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విధుల నిర్వహణకు అనువుగా ఈ గదిని ఏర్పాటు చేశారు. అనంతరం కార్యాలయాన్ని పరిశీలించి, సిబ్బందికి అందుబాటులో ఉన్న సదుపాయాలను సమీక్షించారు. మౌలిక వసతులను సమర్థంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. విధుల్లో సమన్వయం, క్రమశిక్షణ, బాధ్యత యుతమైన సేవాభావం కీలకమని పేర్కొన్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉండాలి**

అమరచింత పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె.శేఖర్‌రెడ్డి గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సునీతా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి, చట్టప్రకారం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని పేర్కొన్నారు.



శేఖర్‌రెడ్డి గతంలో మహబూబ్‌నగర్ జిల్లా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా పనిచేశారు. బదిలీపై అమరచింతకు వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు అక్కడ ఎస్సైగా పనిచేసిన స్వాతి వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు స్నేహపూర్వక పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అవసరమని, నేరరహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో వనపర్తి డీఎస్పీ గిరిబాబు,సీఐ సుగంధరత్నం, కొత్తకోట సీఐ రమేష్,ఆత్మకూరు సీఐ శివకుమార్,స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్,జిల్లాలోని ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు

శంషాబాద్,అక్టోబర్22 (ప్రజాక్షేత్రం):

బీసీ,ఎస్సీ,ఎస్టీ,చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చైతన్య వేదిక అధ్యక్షురాలు కే.

సుజాత ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయసు గల నిరుద్యోగ మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అనుభవైన శిక్షకులచే ఈ శిక్షణ ఇవ్వనున్నారని వెల్లడించారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే శిక్షణ తరగతుల్లో నేర్చుకొనే ఆసక్తి గల నిరుద్యోగ మహిళలు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులను కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్ లోని బీసీ ఎస్టీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ దేవాలయం సమీపంలో గల కార్యాలయంలో నిర్వహిస్తారన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు



984 8386491, 7842437240 లలో సంప్రదించాలని ఆమె సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టి చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఉచితంగా నిరుద్యోగ మహిళలకు అందించే వి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ప్రధానమంత్రి మోడీకి లక్కీడ్రాలో బహుమతి..!

- **కోటగిరి సార్వజనిక్ ఉత్సవ కమిటీ లక్కీ డ్రాలో వరించిన బహుమతి**
- **లక్కీ డ్రా చిట్టీ రాసిన కోటగిరి మండల బిజెపి అధ్యక్షుడు ఏముల నవీన్**

**కోటగిరి,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం):**

కోటగిరి మండల కేంద్రంలోని సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతి వరించింది. తొమ్మిది రోజులు జరిగిన శరన్నవరాత్రి రజతోత్సవాల అనంతరం బుధవారము జరిగిన దుర్గామాత శోభాయాత్ర సందర్భంగా గ్రామంలో నిర్వహించిన లక్కీ డ్రా లో విజేతలను ప్రకటించగా ప్రధాని మోడీ పేరుతో రాసిన చీటీకి బహుమతి వరించింది. ప్రధానమంత్రికి లక్కీ డ్రా లో బహుమతి రావటం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కాగా కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏముల నవీన్ ప్రధాని మోడీ పేరుతో చీటీ రాయగా లక్కీ డ్రా లో బహుమతి వచ్చినట్లు తెలుస్తుంది. ప్రధాని మోడీ పేరుతో లక్కీ డ్రాలో బహుమతి రావడం ప్రత్యేకతను సంతరించుకుంది .



# కాలం మారినా.. తరాలు మారినా.. పండుగ సాయన్న పేరు చిరస్థాయే!

- **చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల,అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):**

ధైర్యసాహసాలకు,ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీకగా పండుగ సాయన్న పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలం మారినా, తరాలు మారినా పండుగ సాయన్న ధైర్యసాహసాలు, ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ముదిరాజ్ సంఘం నాయకులు,పండుగ సాయన్న అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

- **అక్టోబర్ 25, 26 తేదీల్లో ఛలో హైదరాబాద్.**
- **ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి.**
- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్.**

**తాండూర్,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం)**

కార్మికుల హక్కులను పరిరక్షించి, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని సీఐటీయూ వికారాబాద్ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు అక్టోబర్ 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మల్టిపుల్ డేస్ ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం తాండూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయమైన వేతనాలు అందించడంతో పాటు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్మికుల హక్కులను కాపాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కోరారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలు చేయడంతో పాటు డీఏ కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

**రెండు రోజుల పాటు కార్మికుల మహా ధర్నా**

కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ధర్నా నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

క్టోబర్ 25న పారిశ్రామిక రంగ కార్మికులతో పాటు సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ శాఖ ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు ధర్నాలో పాల్గొననున్నారు.

అక్టోబర్ 26న స్కీమ్ వర్కర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, యూనివర్సిటీలు, వైద్య ఆరోగ్య రంగ ఉద్యోగులు, పెన్షనర్లు, బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, రవాణా రంగ కార్మికులు, హమాలీలు తదితర రంగాలకు చెందిన కార్మికులు పాల్గొననున్నారు.

**వికారాబాద్ జిల్లా కార్మికులు తరలిరావాలి**

కార్మికుల హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల సాధన, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పన లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ ధర్నాలో వికారాబాద్ జిల్లాలోని వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, బలరాం, శంకర్‌తో పాటు గ్రామపంచాయతీ కార్మికులు వెంకటప్ప, గుండమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.







# జూపల్లి సవాల్ స్వీకరించాం.. నిధులిస్తే నీళ్లు పారిస్తాం!

- **నార్లాపూర్ తూములో అడ్డంకులు తొలగిస్తే ఏదుల, వట్టెం,కర్వెనకు జలాలు.**
- **కేఎల్ఐకి 800 క్యూసెక్కుల నీరు..**
- **చివరి ఆయకట్టుకు భరోసా...**
- **మూడేళ్లుగా పనులు ఎందుకు ఆపారు?**
- **టెండర్లు ఎందుకు రద్దు చేశారు?**
- **ప్రభుత్వానికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రశ్నలు**

**వనపర్తి,అక్టోబరు 22 (ప్రజాక్షేత్రం):**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నీటి తరలింపుపై మంత్రి జూపల్లి కృష్ణారావు విసిరిన సవాల్‌ను స్వీకరించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి..

నార్లాపూర్ రిజర్వాయర్‌ను సందర్శించి నీటి తరలింపునకు ప్రత్యామ్నాయ మార్గాన్ని సూచించారు.

కుడికిళ్ల సమీపంలో నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న తూము కట్టలో కొంతమేర మట్టిని తొలగిస్తే గ్రావిటీ ద్వారా ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లకు నీటిని తరలించవచ్చని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసి, అవసరమైన అనుమతులతో పనులు అప్పగిస్తే తాము దగ్గరుండి అడ్డంకులను తొలగించి రిజర్వాయర్లను నింపి చూపుతామని ప్రకటించారు.

గురువారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ఆయన ఈ ప్రాంతాన్ని పరిశీలించారు.

**సాంకేతికంగా సాధ్యమే.. ఆచరణలో పెట్టండి**

నార్లాపూర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌కు నీటిని తరలించేలా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్ణయం తీసుకున్నామని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి అనుసంధాన తూము ఏర్పాటు చేయించామని తెలిపారు. కేఎల్ఐ కాల్వల సామర్థ్యం తక్కువగా ఉండటంతో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పాలమూరు-రంగారెడ్డి పథకంలోని నార్లాపూర్ నుంచి ఎల్లూరుకు, ఏదుల నుంచి బుద్ధారం కాల్వకు, వట్టెం నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాల్వకు అనుసంధాన ఏర్పాట్లు చేశామని వివరించారు.

ప్రస్తుతం నార్లాపూర్ నుంచి రెండు పంపులు మాత్రమే నడుస్తున్నాయని, పది పంపులు ఒకేసారి పనిచేస్తే సుమారు 26 వేల క్యూసెక్కుల నీరు ప్రవహించే సామర్థ్యం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా తూము కట్టలో కొంతమేర మట్టిని తొలగిస్తే నీటిని గ్రావిటీ ద్వారా రిజర్వాయర్లకు మళ్లించే అవకాశం ఉందని చెప్పారు. ఈ అంశాన్ని ప్రభుత్వం సాంకేతికంగా పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

**కేఎల్ఐకి 800 క్యూసెక్కుల నీరు**

నార్లాపూర్ నుంచి కేఎల్ఐకి అనుసంధానంగా ఏర్పాటు చేసిన తూము ద్వారా నిరంతరాయంగా 800 క్యూసెక్కుల నీటిని అందించే అవకాశం ఉందని నిరంజన్‌రెడ్డి తెలిపారు. కేఎల్ఐ పంపులను 24 గంటలూ నడిపిస్తూ చివరి ఆయకట్టు రైతులకు నీరందించాలని డిమాండ్ చేశారు. ఏదుల, వట్టెం వద్ద పంపులు సిద్ధంగా ఉన్నాయని, అవసరమైన ఏర్పాట్లు చేస్తే కర్వెన వరకు నీటిని తరలించవచ్చని అన్నారు.

ప్రతి రిజర్వాయర్‌లోనూ ఐదు టీఎంసీల చొప్పున నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉందని, మిగిలిన పనులను వచ్చే ఏడాది పూర్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో ప్రస్తుతం నీటి లభ్యత ఉన్నందున ప్యాకేజీ-3లో అడ్డంకిగా ఉన్న మట్టిని తొలగించి నీటిని వినియోగించుకోవాలని సూచించారు.



**మూడేళ్లుగా పనులు ఎందుకు నిలిపేశారు?**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు నిలిపివేసిందని నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పిలిచిన కాల్వల టెండర్లను రద్దు చేయడానికి కారణమేంటని, తిరిగి పనులు చేపట్టేందుకు మూడేళ్లుగా ఎందుకు టెండర్లు పిలవలేదని నిలదీశారు. ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని బీఆర్ఎస్ పలుమార్లు కోరినా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.

కేసీఆర్ హయాంలో భూసేకరణతో పాటు ప్రాజెక్టు నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, నీటి నిల్వకు అనువుగా ఏదుల, వట్టెం, కర్వెన రిజర్వాయర్లను సిద్ధం చేశామని చెప్పారు. అయితే మిగిలిన పనులను పూర్తి చేయకుండా కాలయాపన చేయడం వల్ల రైతులు సాగునీటిని కోల్పోతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు వ్యతిరేకంగా పనిచేసిన అధికారులను సాగునీటి సలహాదారులుగా నియమించడంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.

**రైతుల ప్రయోజనాలే ముఖ్యం**

శ్రీశైలం ప్రాజెక్టులో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లలో నిల్వ చేస్తే వానాకాలం పంటలకు ప్రయోజనం చేకూరడంతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయని, ప్రజల నీటి అవసరాలకూ తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తెలిసినా ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు రాజకీయ విమర్శలు, వెటకారపు వ్యాఖ్యలు పక్కనపెట్టి రైతులకు నీరు అందించే మార్గాలపై దృష్టి సారించాలని హితవు పలికారు. తమ సూచన ఆచరణ సాధ్యమైనదని, ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేసి నామినేషన్ పద్ధతిలో పనులు అప్పగించినా, నిబంధనల ప్రకారం బాధ్యతలు కేటాయించినా అడ్డంకుల తొలగింపునకు సహకరిస్తామని చెప్పారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్న నిరంజన్‌రెడ్డి.. అధికారం ఉన్నా లేకపోయినా పాలమూరు రైతుల హక్కుల కోసం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆయన వెంట బి అర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి,జగదీశ్వర్‌రెడ్డి, నందిమల్ల అశోక్,నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25 26 కార్మికుల సమస్యలపై చలో హైదరాబాద్ విజయవంతం చేయాలి

- **సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్.**

**మొయినాబాద్,అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):**

ఈనెల 25,26 తేదీలలో చలో హైదరాబాద్ కార్యక్రమం సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం ఉద్యోగ సామాజిక భద్రత కార్మికులకు కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అజయ్ నగర్ లో సిఐటియు చలో హైదరాబాద్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. పిఆర్సి అమలు డిఏ వర్తింపు ప్రభుత్వం కార్మికులకు ఎన్నికల హామీ ఇచ్చిందని వాటిని అమలు చేయాలని 25 వ తారీఖున పారిశ్రామిక రంగ కార్మికులు సింగరేణి ఆర్టీసీ విద్యుత్ ఉద్యోగులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేసే ఉద్యోగుల సమస్యలపై ధర్నా ఉంటుందని, 26వ తారీఖున స్కీం వర్కర్లు, అవుట్సోర్సింగ్, స్థానిక సంస్థలు ,యూనివర్సిటీస్, మెడికల్ ఉద్యోగులు, పెన్షనర్స్ ,బీడీ కార్మికుల, బిల్డింగ్ ట్రాన్స్పోర్ట్ హమాలీ కార్మికుల సమస్యలపై ధర్నా కార్యక్రమం ఉంటుందని అన్నారు. మొయినాబాద్ నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ యూనియన్ గౌరవాధ్యక్షులు ముంజగల రత్నం, మున్సిపల్ అధ్యక్షులు సుధాకర్ అంజయ్య, ఆశా కార్యకర్తలు భవాని, ప్రమీల మహేందర్ రవి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా మర్కెల్లి ప్రకాష్ పటేల్

- **నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**

**పోతంగల్,అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పోతంగల్ మండల కేంద్రానికి చెందిన మర్కెల్లి ప్రకాష్ పటేల్ ఇటీవల ఎంపికవగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అభినందనలు తెలుపుతూ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ పార్టీ తన పై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. క్షేత్రస్థాయిలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం నుంచి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు బిజెపి రాష్ట్ర కార్యవర్గానికి, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి , జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె రంగారెడ్డి , ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి వేణుగోపాల్ , నియోజకవర్గ ఇన్చార్జి భరత్ రెడ్డి, జిల్లా పదాధికారులు, నాయకులు, వివిధ మండలాధ్యక్షులు మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# భారీ జనంతో రాలిగా వెళ్లి నామినేషన్ వేసిన ఎంపీటీసీ అభ్యర్థి

**పాములపాడు,అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం)**

పాములపాడు మండలంలోని, జూటూరు 1 టిడిపి అభ్యర్థి టేకూరి.రామ సుబ్బమ్మ ఆమె కుమారుడు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మండల నాయకులతో, రెండు గ్రామాల నాయకులతో, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది.

మొదట ఎంపీటీసీ అభ్యర్థి టేకూరి.రామసుబ్బమ్మ, ఆమె కుమారుడు సింగపూర్ డాక్టర్ టేకూరి.నాగేష్ లు నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి కోల్స్ ఆనందపురం గ్రామంలోని చర్చిలో ప్రార్థన, జూటూరు దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి నామినేషన్ కి బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు & వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మా కుటుంబం గత 40 సంవత్సరాలుగా ప్రజా సేవ కొరకు నిరంతరం కృషి చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు జూటూరు, కోల్స్ అనంతపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఎంపీటీసీ అభ్యర్థి మా అమ్మ టేకూరి రామసుబ్బమ్మకు ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అదేవిధంగా మండలంలోని మిగతా 11 స్థానాలలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి, పాములపాడు మండల అధ్యక్షురాలుగా ఎంపిక చేయాలన్నారు. మా కుటుంబాన్ని గెలిస్తే మండల ప్రజలందరి రుణం తీర్చుకోవడానికి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.

ఈరోజు పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో, నామినేషన్లు వేయడానికి వచ్చిన వేలాది మంది ప్రజలకు శ్రీ నారాయణరెడ్డి డిగ్రీ కాలేజ్ దగ్గర మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు మంచి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు భోజన వసతి కల్పించినందుకు అందరూ సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. ఇంత పెద్ద ఎత్తున మండల ప్రజలకు భోజన ఏర్పాట్లు చేసిన గొప్ప మనసున్న మారాజుగా పేరు ప్రఖ్యాతలు పొందారు.

ఈ కార్యక్రమంలో జూటూరు, కోల్స్ ఆనందపురం గ్రామాల నాయకులు నాయిని మధుసూదన్ రావు, మాజీ సర్పంచ్ నాయిని సావిత్రమ్మ, నాయిని కృష్ణయ్య,నాయిని ఉపేంద్ర, సుద్దమల్ల మనోహర్, అర్జున్ గౌడ్,బలిజ. శ్రీనివాసులు, షేక్.అబ్దుల్ హఫీజ్, మధు శేఖర్ యాదవ్, సుంకిరెడ్డి, కోల్స్ ఆనందపురం చంద్రపాల్, చర్చి పాస్టర్ గుండెపోగు ఏసన్న, పెద్దలు యోహాన్, ముర్తుజావలి, మాజీ ఉపసర్పంచ్ సలాం భాష, బషీర్ అహమ్మద్, నజువా భాష, అన్వర్ భాష, ఖాదర్ బాషా, కొల్లాపురం గోపాలకృష్ణ, జి.గొల్ల శ్రీనివాసులు, షేక్.ఇస్మాయిల్, పి.నాగిరెడ్డి, అర్జున్ గౌడ్, బూత్ ఇంచార్జ్ లక్కసాని మధు గౌడ్, వజీర్ భాష, ఇమ్రాన్, రాజు యాదవ్, జగన్మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, బోయ లోకేష్ నాయుడు, బాలీశ్వర్, బోయ మౌలాలి, తలారి శంకర్, పిక్కిలి సురేష్ రెడ్డి, పోగు మహేష్ బాబు, బోయ నాగేష్, మధు, ఖాజా బాషా, ఇదాయతుల్లా, అబ్దుల్ జిలాని, డ్రైవర్ మా భాష, జమాల్, వలి, ఖలీల్, షేక్. షఫీ, ముర్తుజావలి, షేక్.సికిందర్ భాష, షేక్. సర్దార్ భాష, షేక్.ఇబ్రహీం, షేక్.మౌలాలి, ముర్తుజావలి, ఆటో వలి, షేక్.మన్సూర్, మున్వర్ భాష, ఇస్మాయిల్, రఫీ, ఉస్మాన్ భాష, రోఫా అబ్దుల్లా, అబ్దుల్లా, మౌలా హుస్సేన్, డ్రైవర్ ముర్తుజా, డీలర్ హుస్సేన్ సాహెబ్, పెద్దవలి, గొల్ల.వెంకటస్వామి, గొల్ల.కృష్ణయ్య, చిన్న మదిలేటి, కపిలేశ్వరం రాజు, శేఖర్ యాదవ్, గొల్ల.గోపాలు, పాశం నాగిరెడ్డి, నారాయణ రెడ్డి, పారుమంచాల కృష్ణ, పూజల.వెంకన్న, బలిజ.తిరుపాలు, తెలుగు.ఎల్లకృష్ణ, చాకలి. మల్లయ్య, సునీల్, అమర్నాథ్, జయచంద్ర, తదితర జూటూరు,కోల్స్ ఆనందాపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొనడం జరిగింది.









# దసరా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జంగం రవి

**మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 22(ప్రజా-క్షేత్రం):**

దసరా పర్వదినం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి, పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి నీ బిజెహెచ్‌పీఎస్ సిరివాటి జంగం రవి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



# గోవింద్‌కు సన్మానం.. క్రికెట్‌లో పెబ్బేరు జట్టు విజయం

- **మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

**వనపర్తి,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం):**

రాజపేటకు చెందిన గద్వాల గోవింద్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడంతో బీజేపీ నాయకులు ఆయనను, తల్లి కృష్ణమ్మను సన్మానించారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన వివేకానంద క్రికెట్ టోర్నమెంట్ సీజన్-1లో పెబ్బేరు జట్టు విజేతగా నిలిచింది.

**న్యాయమూర్తిగా గోవింద్ ఎంపిక:**

వనపర్తి మండలం రాజపేటకు చెందిన గద్వాల కృష్ణమ్మ, కురుమన్నల కుమారుడు గోవింద్ తెలంగాణ హైకోర్టు ప్రకటించిన ఫలితాల్లో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. నిజాం కళాశాలలో డిగ్రీ, పెండేకంటి న్యాయ కళాశాలలో న్యాయ విద్య పూర్తి చేసి రంగారెడ్డి జిల్లాలో న్యాయవాదిగా పనిచేస్తూ ఈ ఘనత సాధించారు. గురువారం వారి నివాసానికి వెళ్లి సన్మానించారు.

మాజీ జడ్పీ చైర్మన్ ఆర్.లోకనాథ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సబిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన గోవింద్ విజయం జిల్లాకు గర్వకారణమని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజులు, వెంకటేష్ నాయక్, గంధం నాగరాజు, శంకర్‌నాయక్, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**క్రికెట్ టోర్నీలో పెబ్బేరు విజయం:**

వివేకానంద క్రికెట్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో 32 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్‌లో ఏదుట్ల జట్టుపై పెబ్బేరు జట్టు గెలిచి విజేతగా నిలిచింది. పెబ్బేరు జట్టుకు ట్రోఫీతో పాటు రూ.40 వేలు, రన్నరప్ ఏదుట్ల జట్టుకు రూ.20 వేలు అందజేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీకాంత్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డుతో పాటు రూ.5 వేల నగదు బహుమతి ఇచ్చారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిసిల్ల సాయినాథ్ బహుమతులు అందజేశారు. యువతలో క్రీడాస్ఫూర్తి, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా టోర్నీ నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు మనోజ్, జస్వంత్, క్రికెట్ సాయి,గజరాజుల తిరుమలేష్,వినయ్, వెంకీ, శ్రావణ్,రఫీ,జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఐసి ఏజెంట్ కుర్వ కిష్టప్ప భార్య గోదావరి మృతి.

- **పరామర్శించిన బీ ఆర్ ఎస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే తండ్రి విట్టల్ రెడ్డి.**

**యాలాల,అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):**

యాలాల మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కుర్వ కిష్టప్ప భార్య మణీ గోదావరి బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక మృతిచెందారు. విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి సీనియర్ నేత పార్టీ శ్రేణులతో కలిసి గురువారం గ్రామానికి వెళ్లి ఇంటికి చేరుకుని మృతదేహంపై పూలదండ వేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియపరిచే ఓదార్చారు. ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఆయన వెంబడి మండల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ వెంకటయ్య , ఏఎంసి మాజీ డైరెక్టర్ మెట్లీ ఆశన్న,గణేష్ ముదిరాజ్, మొగులయ్య, కృష్ణ కుమార్, నాయకులు గ్రామస్థులు, పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావంపై అప్రమత్తం.. గోపరాజుపల్లిలో ప్రత్యేక గ్రామసభ

**వలిగొండ,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గోపరాజుపల్లిలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమావేశంలో చర్చించారు. గ్రామంలో తాగునీటి కొరత నివారణ, వ్యవసాయ నీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు నీటి సంరక్షణకు ఉపయోగపడే పనులను గుర్తించి చేపట్టాలని తహసీల్దార్ దశరథ సూచించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.



# పెద్దేముల్ కాంగ్రెస్‌లో పదవుల పంచాయితీపై డీసీసీ అధ్యక్షుడి స్పందన

- **పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా లొంక నర్సింహులు?**
- **మహిపాల్ రెడ్డి రాజీనామా ప్రచారంపై స్పష్టతకు ఆసక్తి**
- **పినెముల మహిపాల్ రెడ్డి రాజీనామా ఆమోదం.. అధిష్ఠానానికి పేరు సిఫారసు**
- **డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ స్పష్టత**

**పెద్దేముల్,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్ష పదవికి పినెముల మహిపాల్ రెడ్డి రాజీనామా చేసిన విషయంపై డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ స్పందించారు.ఈ వ్యవహారంపై గురువారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ..పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న పినెముల మహిపాల్ రెడ్డి రాజీనామాను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆమోదించిందని అన్నారు.ఆయన స్థానంలో నూతన మండల అధ్యక్షుడిగా లొంక నర్సింహులు పేరును సిఫారసు చేస్తూ పార్టీ అధిష్ఠానానికి ప్రతిపాదన పంపించినట్లు వెల్లడించారు.దీంతో పెద్దేముల్ మండల కాంగ్రెస్ తదుపరి అధ్యక్షుడు ఎవరనే అంశంపై నెలకొన్న చర్చకు కీలక స్పష్టత లభించింది.పార్టీ నిబంధనల ప్రకారం టీపీసీసీ నామినేటెడ్ విధానంలో కేటాయించే సహకార సంఘాల పదవులు, పార్టీ సంస్థాగత కమిటీల్లోని పదవుల విషయంలో ఒక వ్యక్తికి ఏదో ఒక పదవి మాత్రమే కేటాయించాలనే నిబంధన ఉందని ధారాసింగ్ నాయక్ తెలిపారు.ఈ నిబంధనల నేపథ్యంలోనే మండల అధ్యక్ష పదవికి పినెముల మహిపాల్ రెడ్డి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాలతో మహిపాల్ రెడ్డి రాజీనామా చేసినట్లు డీసీసీ అధ్యక్షుడు వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచన మేరకు పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్ష పదవికి లొంక నర్సింలు పేరును ప్రతిపాదిస్తూ నియామక సిఫారసు లేఖను పార్టీ అధిష్ఠానానికి పంపినట్లు తెలిపారు.లొంక నర్సింహులు పేరును అధిష్ఠానానికి సిఫారసు చేసిన నేపథ్యంలో ఆయన నియామకంపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది.అయితే పార్టీ అధిష్ఠానం నుంచి అధికారిక ఆమోదం, నియామక ప్రకటన వెలువడాల్సి ఉంది.త్వరలోనే నూతన మండల అధ్యక్షుడి నియామకంపై అధికారిక ప్రకటన వస్తుందని జాదవ్ ధారాసింగ్ నాయక్ వెల్లడించారు.పినెముల మహిపాల్ రెడ్డి రాజీనామా ఆమోదం, నూతన అధ్యక్షుడిగా లొంక నర్సింహులు పేరు సిఫారసు కావడంతో పెద్దేముల్ మండల కాంగ్రెస్‌లో నాయకత్వ మార్పు ప్రక్రియ కీలక దశకు చేరింది. అధిష్ఠానం అధికారిక నిర్ణయం వెలువడిన తర్వాత మండల పార్టీ బాధ్యతలు కొత్త అధ్యక్షుడికి అప్పగించే అవకాశం ఉంది. గ్రామస్థాయి కమిటీలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం కొత్త అధ్యక్షుడికి ప్రధాన బాధ్యతగా నిలవనుంది. మొత్తంగా,పెద్దేముల్ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై తుది నిర్ణయం కోసం పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి.





TELANGANA STATE.

Cell : 94404 33949
e-mail : buyyanimanohar@gmail.com

To
The President,
The District Congress Committee (DCC),
Vikarabad District,
Telangana State.

Lr.No.MLA-56/TDR/BMR/2026/0133. Date: 17.10.2026

Subject: Recommendation for appointment of Sri.Lonka Narsimulu as Congress Party President, Peddemul Mandal,Vikarabad District – Reg.

Sir,

I would like to bring to your notice that Sri Mahipal Reddy, who is presently serving as the Congress Party Mandal President of Peddemul Mandal, has recently been appointed as the Chairman of Thattepally PACS.

In view of his appointment to the PACS Chairmanship and the need for effective coordination of party activities at the mandal level, I recommend the appointment of Sri.Lonka Narsimulu, S/o.Lonka Papaiah, resident of Hanmapur Village, Peddemul Mandal, as the Congress Party Mandal President of Peddemul Mandal.

I therefore request you to consider his candidature and take necessary action for his appointment as the Mandal President in the interest of strengthening the Congress Party at the grassroots level.

Yours faithfully,

# ప్రమాదం లో వడ్రంగి కి తీవ్ర గాయాలు

**కొత్తగూడ,అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):**

కొత్తగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది అదే గ్రామానికి చెందిన పత్తిపాక వెంకన్న చారి వడ్రంగి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పోగుళ్ళపల్లి గ్రామం లో చెట్టు కోసే యంత్రం తో చెట్టు కట్ చేస్తుండగా ప్రమాదవషాస్తూ అతని ఎడమ చేయి తెగి తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే వెంకన్న చారి ని వరంగల్ హాస్పిటల్ కి అంబులెన్సు లో తరలించారు.విశ్వసనీయ సమాచారం మేరకు అతని చేయి పూర్తిగా తెగిందని తెలుస్తుంది కావున తన కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉన్నందున తనని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు.



# ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని కలిసిన మోరిల్ శ్రీనివాసరావు

- **విజయదశమి శుభాకాంక్షలుతెలిపిన మోరీల్ శ్రీనివాసరావు, జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అంజి రెడ్డి**

**బాన్సువాడ,అక్టోబర్ 22( ప్రజా క్షేత్రం ):**

బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త మోరిల్ శ్రీనివాసరావు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాన్సువాడ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యకలాపాలు, ప్రజల సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి సూచించారు.

ప్రజలతో మమేకమై. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు హన్మండ్లు,దత్తు,సంజీవులు, భాస్కర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విపిఎల్–3 విజేతగా హంటర్స్ జట్టు..!

- **ఫైనల్‌లో హంటర్స్ హవా.. 78 పరుగుల భారీ విజయం**
- **నిఖిల్ విధ్వంసక బ్యాటింగ్.. రూ.55,555 నగదు బహుమతి కైవసం**

**అక్టోబర్ 22, ప్రజాక్షేత్రం, వెంకటాపురం:**

వెంకటాపురం క్రికెట్ అసోసియేషన్ (VCA) ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫెడ్ మైదానంలో నిర్వహించిన వెంకటాపురం ప్రీమియర్ లీగ్ (VPL) సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్‌లో హంటర్స్ జట్టు విజృంభించింది. సూర్య కొంగల కింగ్స్‌పై 78 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసి ఛాంపియన్‌గా నిలిచింది. "సే నో డ్రగ్స్" నినాదంతో నిర్వహించిన ఈ టోర్నీ యువతలో క్రీడాస్ఫూర్తిని చాటింది.

ఫైనల్ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన హంటర్స్ జట్టు 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 148 పరుగులు సాధించింది. లక్ష్య ఛేదనలో సూర్య కొంగల కింగ్స్ జట్టు 10 ఓవర్లలో 70 పరుగులకే ఆలౌటైంది. హంటర్స్ విజయానికి కీలకంగా నిలిచిన నిఖిల్ కేవలం 28 బంతుల్లో ఐదు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 66 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు.

**విజేతలకు భారీ నగదు బహుమతులు**

టోర్నమెంట్ విజేత హంటర్స్ జట్టుకు రూ.55,555 నగదు బహుమతిని మన్యం సురేష్‌బాబు, మన్యం సునీల్ అందజేశారు. రెండో స్థానంలో నిలిచిన సూర్య కొంగల కింగ్స్‌కు రూ.33,333, మూడో స్థానంలో నిలిచిన సాయి చేయూత సోల్జర్స్‌కు రూ.22,222, నాలుగో స్థానంలో నిలిచిన మహాలక్ష్మి లెవెల్ జట్టుకు రూ.11,111 నగదు బహుమతులు అందించారు. ఉత్తమ బ్యాటింగ్, బౌలింగ్, వికెట్ కీపింగ్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఆర్పీఎఫ్ డీఎస్పీ ప్రశస్తు, సీఐ ముత్యం రమేష్ హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు చిడం మోహన్‌రావు, చిడం శివ, సయ్యద్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు గంప రాంబాబు, ముదుంబ శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలు

- **సిపిఐ పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నరాగిరి**

**శంషాబాద్,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం):**

ప్రజావీరుడు,తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలలో సిపిఐ పార్టీ శంషాబాద్ మండలం కార్యదర్శి నర్రగిరి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గురువారం శంషాబాద్ పట్టణంలోని సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి,నాటి నిరంకుశ పాలనలో భూస్వాములు,పెత్తందారుల దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచిన సాయన్న ధైర్యసాహసాలను కొనియాడారు.పేదల ఆకలి తీర్చిన మానవతావాది సాయన్న అని ప్రశంసించారు.పాలమూరు గడ్డపై రగిలిన ఆయన పోరాట జీవితం జానపదుల గుండెల్లో నేటికీ సజీవంగా ఉందన్నారు. సామాజిక న్యాయం కోసం సాయన్న చేసిన పోరాటాలను, ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని నరగిరి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చందు, తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్‌రాళ్లగూడ రోడ్డు,డ్రైనేజీ సమస్యలపై ఎచ్ జిసిఎల్ అధికారులకు పిర్యాదు.

**శంషాబాద్,అక్టోబర్22 (ప్రజాక్షేత్రం):**

శంషాబాద్‌రాళ్లగూడ రోడ్డు,డ్రైనేజీ సమస్యలపై ఎచ్ జిసిఎల్ అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందనీ కొత్వాల్ గూడ 119 డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోన్నమొల్ల శ్రీనివాస్ తెలిపారు.గురువార శంషాబాద్‌లోని రాళ్లగూడ రోడ్డు,డ్రైనేజీ వ్యవస్థ అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ,119వ డివిజన్ అధ్యక్షుడు కొన్నమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు ఎచ్ జిసిఎల్ (హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్),ఎచ్ ఎండిఎ అధికారులు ఎండి,సిఇ,డిఇ లను కలిసి ఫిర్యాదు చేశారు.ఇందులో భాగంగా సబితా ఇంద్రా రెడ్డి కూడా అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా రోడ్డు ,డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను,రాకపోకలకు కలుగుతున్న ఇబ్బందులను,స్థానికంగా నెలకొన్న దుస్థితిని అధికారులకు వివరించారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్య తీవ్రతను గుర్తించి,సంబంధిత పనులను త్వరితగతిన పూర్తి చేసి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.కార్యక్రమంలో 118,119 డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహ, ప్రధాన కార్యదర్శులు చిన్నగండు రాజేందర్,చిల్కమర్రి పరందాములు,ఉపాధ్యక్షులు మురళి గౌడ్,చరణ్,బిసి సెల్ అధ్యక్షులు విజయ్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచమల్ల రమేష్,శేఖర్,రమేష్ రాథోడ్,దర్శన్ గౌడ్,బిఆర్ఎస్వి ప్రెసిడెంట్ కనకటి శివ,భాను చందర్,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలి

- **సన్నాహక సమావేశం..**
- **పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**శంషాబాద్,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం):**

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి హైదరాబాద్ జిల్లాల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమగ్ర సన్నాహక సమావేశాన్ని శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో నిర్వహించారు.
ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగ హాజరై ఆయన మాట్లాడుతూ...
రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
పట్టభద్రులతో విస్తృతంగా మమేకమవుతూ కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరించాలని, అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమష్టిగా కృషి చేయాలని, ఎన్నికల సన్నాహాలను వేగవంతం చేసి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# దేవరగట్టు బన్నీ ఉత్సవంలో రక్తపాతం..

**కర్నూలు,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం)-:**

కర్నూలు జిల్లా దేవరగట్టు లో దసరా పండుగ సందర్భంగా జరిగిన బన్ని ఉత్సవంలో దేవునికి రక్త తర్పణం జరిగింది. నెరనికి, కొత్తపేట,నెరనికి తాండ గ్రామాల ప్రజలు,ఆలూరు,అరికెర, సులువాయి,బిలేహాల్, వీరుపాపురం గ్రామాలు మరో వైపుగా సాగిన కర్రల సమరంలో దేవరగట్టు అల్లకల్లోలం అయ్యింది. అర్ధరాత్రి 12.30 గంటలకు కొండపైకి చెరుకున్న భక్తులు శ్రీ మాళ మల్లేశ్వర స్వాములకు కళ్యాణం జరిపి కిందకు దిగగా సింహాసనం కట్ట దగ్గర అగ్గి దివిటీలు,కర్రలు కొద్ది సేపు గాల్లో నృత్యం ఆడాయి. అనంతరం పల్లకి,దేవతామూర్తి విగ్రహాలను ఎదురు బసవన్న గుడికి చేరుకునేలోపు మరోసారి రాళ్లు,అగ్గి దివిటీలు గాల్లోకి లేచాయి.దాదాపు గంట సేపు ఇరు వర్గాలు



రాళ్లు,అగ్గి చువ్వలు విసురుకున్నారు.జిల్లా ఎస్పీ స్వయాన ఉన్నా ఇరు వర్గాలను ఏమి చేయలేకపోయారు.అనంతరం బేటాలియాన్ పోలీసులు రంగప్రవేశం చేసి ఇరు వర్గాలను సర్దిచెప్పారు.కర్రల సమరంలో చాలా మంది కి తీవ్ర గాయాలు కాగా ఐదుమందికి పైగా ప్రాణ ప్రాయ స్థితిలో ఉన్నట్లు తెలిసింది.



# దేవర సమత వెంకటరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

**శంకర్‌పల్లి అక్టోబర్ 21(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మున్సిపాలిటీ చైర్‌పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా వారికి హృదయపూర్వక శంకర్‌పల్లి సొసైటీ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీవీఆర్ ఆగిరెడ్డి, మోకిల పీఏసీఎస్ చైర్మన్ గౌండ్ర సత్యం, గోపులారం మాజీ సర్పంచ్ పొడువు శ్రీనివాస్, మోకిల సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ పాల్గొన్నారు

# దుర్గ మాత యూత్ అసోసిషన్ వారి ఆధ్వర్యంలో బి కుమార్ కు సన్మానం

**మహేశ్వరం అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం)**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి జల్ పల్లి సర్కిల్ 17 జల్ పల్లి గ్రామం శ్రీ శివరామ ఆంజనేయ శ్రీ దుర్గామాత యూత్ అసోసేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి మరియు దుర్గామాత మండపాల వద్ద సానిటేషన్ సూపర్వైజర్ బుడుమల కుమార్ తమ సిబ్బందితో కలిసి సేవలందించడంతో వారి శ్రమకు ఫలితంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బాన్సువాడ ప్రజలకు అన్ని వసతులు సమకూర్చడమే నా ఎజెండా

- **బాన్సువాడ నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబీకులే**
- **ప్రతి గ్రామంలో నేను చేసిన అభివృద్ధి నాకు గొప్ప పేరు తీసుకువచ్చింది**
- **తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి**

**కోటగిరి,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం జల్లాపల్లి ఆవాది గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ధర్మావత్ వివేక్ ఆధ్వర్యంలో గురువారము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక సర్పంచ్ వివేక్, తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలోని మహిళలు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి మంగళ హారతులతో, యువకులు బైక్ ర్యాలీతో బానసంచాలు కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆ భవనంలో మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి డ్వాక్రా రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని సంత్ సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాతల మందిరాల 4వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని భోగ్ భండార్ నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని గ్రామ సర్పంచ్ వివేక్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శాలువా పుదీనా హార్ తో ఘనంగా సన్మానించారు.జల్లపల్లి ఆబాదిలో చేసిన అభివృద్ధి పనుల ను చూసి సర్పంచ్ వివేక్ ను పోచారం అభినందించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎల్నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఉంటే ఆ దేవుడి దయవల్ల బాన్సువాడ నియోజకవర్గంలో మాత్రం వర్షాలు పుష్కలంగా పడి పంటలు చేతికొచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. నిజాంసాగర్ కు నీరు వచ్చే ప్రదేశాలలో మాత్రం ఎక్కువగా వర్షం పడడంతో నిజాంసాగర్ లో నీరు నిండిందని అన్నారు. అందువల్లే నిజాంసాగర్ నీటి వల్ల ప్రస్తుతం పంట చేతికొచ్చిందని వచ్చే పంట వేసే విషయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎల్నినో ప్రభావంతో కరెంటు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, వర్షాలు పడకపోవడం వల్ల భూగర్భ జలాలు సైతం అడుగంటే అవకాశం ఉందని అందు వల్ల రైతులు ఆరుతడి పంటలు వేసుకోవడం మంచిదన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ప్రజల విద్య,వైద్యం, సంక్షేమం, అభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు కల్పించడమే తన ఎజెండా అని ఆ ఎజెండా తోనే అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండాల్సిన విద్యా సదుపాయాలు బాన్సువాడ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేశారని అన్నారు. పోతంగల్ మండలం రామ్ గంగా నగర్ గ్రామంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు వచ్చే జూన్ నుండి అందులో అడ్మిషన్లు ప్రారంభమవుతాయని చెప్పారు. నిరుపేదల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు ప్రతి మండలంలో మెరుగైన ఆసుపత్రుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే అతి పెద్ద ఆస్తి మంచి చదువు అని ప్రతి ఒక్క తల్లి తండ్రి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ ప్రజలే తన ఆస్తి అని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాను చేసిన అభివృద్ధి తనకు మంచి పేరు తీసుకువచ్చిందని చెప్పారు. అంతకన్నా గొప్ప పేరు ఇంకేముందని అన్నారు.నియోజకవర్గ ప్రజల సంక్షేమం దృష్ట్యా ఏ నియోజకవర్గంలో లేని విధంగా 11 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిన ఘనత బాన్సువాడ నియోజకవర్గానికి దక్కుతుందని అన్నారు. నియోజకవర్గంలో మరో 11 వేల ఇండ్లు కడితే ఇండ్లు లేని ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు షాజీ పటేల్,కోటగిరి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బర్ల మధుకర్, మాజీ జడ్పీకో ఆప్షన్ మెంబర్ సిరాజ్,మాజీ ఎంపీపీ గంధపు పవన్,సీనియర్ నాయకులు ఎజాస్ ఖాన్, ఎంపీడీవో చందర్,ఏపీఎం భాస్కర్,మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, సోషల్ మీడియా ఇన్చార్జ్ మహమ్మద్ ఖాన్,గ్రామ నాయక్ కరోబార్లు,ఆయా గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.





# కోటగిరిలో సందడి చేసిన "జబర్దస్త్" తారలు

- **సార్వజని దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు**
- **స్కిట్లు,పాటలతో అలరించిన బుల్లెట్ భాస్కర్,లక్ష్మి దాస, పటాస్ ఫైమా**
- **పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మోరిల్ శ్రీనివాసరావు**

**కోటగిరి,అక్టోబర్ 22 (ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ప్రముఖ కామెడీ షో జబర్దస్త్ నటులు బుధవారం సందడి చేశారు. కోటగిరి సార్వజనిక్ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవి రజతోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలలో జబర్దస్త్ నటులు పాల్గొని తమ స్కిట్లతో ప్రజలను అలరించారు. జబర్దస్త్ ఫేమ్ బుల్లెట్ భాస్కర్, మిమిక్రీ ఆర్టిస్ట్ జితేందర్, పటాస్ ఫైమా తమ బుల్లెట్ లాంటి పంచులతో ప్రజలను కడుపుబ్బా నవ్వించారు. పుష్ప2 నా సామి పాట పాడిన ఫోక్ సింగర్ లక్ష్మి దాస తన పాటలతో ప్రజలను మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాసరావు దంపతులను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దేవి రథోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి సహకరించినందుకు వారికి ఉత్సవ కమిటీ వారు కోటగిరి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి చేసిన క్లాసికల్ డాన్స్ అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు ముఖ్య అతిథులను దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. దేవి శోభాయాత్రలో బిజెపి జిల్లా నాయకులు పటేల్ ప్రసాద్ పాల్గొని చేసిన తల్వార్ విన్యాసాలు యువతను ఉర్రూతలూగించాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోటగిరి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం 25వ సంవత్సరంకు చేరుకోవడంతో ఈసారి




రజతోత్సవ వేడుకలను సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిరోజు భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు రోజులపాటు శత చండీ హోమము, కుంకుమార్చన, దిగ్విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. చివరి రోజు అమ్మవారి శోభయాత్ర నిమజ్జనోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి కోటగిరి అంగడి బజార్ లోజబర్దస్త్ నటులతో,ఫోక్ సింగర్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయగా భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని వీక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. దేవి శరన్నవరాత్రి రజతోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్ల మధుకర్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు కాపు గాండ్ల శ్రీనివాస్,సొసైటీ చైర్మన్ కూచి సిద్ధు,మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్,మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాస్,సీనియర్ నాయకులు బీర్కూర్ గంగాధర్, గ్రామ పెద్ద పోల విఠల్ సేట్, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు,యువకులు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.







# కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనపై కృతజ్ఞతలు

- **గణం నర్సింహ్మ కురుమ**
- **మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు దొడ్డి కొమురయ్య కురుమ పేరు పెట్టాలి.**

**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 22(ప్రజా-క్షేత్రం):**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు, తెలంగాణ వీరత్వానికి ప్రతీక అయిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గణం నర్సింహ్మ కురుమ హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో వరంగల్‌లో నిర్మిస్తున్న మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య కురుమ పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొడ్డి కొమురయ్యకు సముచిత గౌరవం కల్పించాలనే లక్ష్యంతో ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం ప్రకటించడం తెలంగాణ చరిత్రకు, బహుజన ఆత్మగౌరవానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని గణం నర్సింహ్మ కురుమ పేర్కొన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా నిలిచి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన పోరాటానికి స్ఫూర్తినిచ్చారని అన్నారు. ఆయన చేసిన త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని, ముఖ్యంగా కురుమ సామాజిక వర్గంతో పాటు బీసీ, బహుజన, అణగారిన వర్గాల ప్రజలకు ఆయన జీవితం నిరంతరం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయడం అనేది కేవలం విగ్రహ స్థాపన మాత్రమే కాదు.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రకు, బహుజనుల త్యాగాలకు, సామాజిక న్యాయానికి లభించే గుర్తింపు. ఈ నిర్ణయం ద్వారా భవిష్యత్ తరాలకు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని పరిచయం చేసే అవకాశం కలుగుతుందని తెలిపారు. అదేవిధంగా, వరంగల్‌లో నిర్మిస్తున్న మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య కురుమ పేరు పెట్టాలని గణం నర్సింహ్మ కురుమ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ విమోచన, రైతాంగ హక్కులు, సామాజిక సమానత్వం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి పేరును విమానాశ్రయానికి పెట్టడం ద్వారా ఆయన చరిత్రకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. తెలంగాణ గడ్డపై జన్మించి, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య పేరును మామునూరు విమానాశ్రయానికి పెట్టడం కురుమ సామాజిక వర్గానికే కాకుండా యావత్ బీసీ, బహుజన సమాజానికి



గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఆయన పేరును విమానాశ్రయానికి పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటుకు సంబంధించి ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను స్వాగతిస్తూ, ఆ ప్రక్రియను వేగవంతం చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా మామునూరు విమానాశ్రయానికి దొడ్డి కొమురయ్య కురుమ పేరు పెట్టే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించి, అధికారికంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.దొడ్డి కొమురయ్యకు తగిన గౌరవం కల్పించే దిశగా విగ్రహ ఏర్పాటును ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన బీర్ల ఐలయ్య గారికి గణం నర్సింహ్మ కురుమ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ పోరాట యోధుల చరిత్రను గౌరవిస్తూ, బీసీ, బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని పెంపొందించే చర్యలు ప్రభుత్వం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం

- **విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం**
- **అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి**

**రాయపోల్ అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లు సాధించి వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగిందని అఖిల రాజ్ ఫౌండేషన్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఆరేపల్లి వైద్య కళాశాల ఎంబిబిఎస్ సీట్లు సంపాదించిన విద్యార్థులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రతిభ కనబరచడం గ్రామానికి గర్వకారణమని అన్నారు.

ఆరేపల్లి గ్రామానికి చెందిన బొమ్మ మేరమ్మ,ధనియాలు దంపతుల కుమారుడు బొమ్మ అనుక్ నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. అదేవిధంగా సుమంజిగారి మమతభాస్కర్ దంపతుల కుమార్తె సుమంజిగారి ఉదయశ్రీ రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించి వైద్య విద్యను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు విద్యార్థులను అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్కరించి అభినందించారు. విద్య ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని, విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించడం విద్యార్థుల కృషికి, పట్టుదలకు నిదర్శనమన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకు ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహించాలని, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా విద్యకు దూరం కాకుండా చూడాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం పట్టుదలతో చదివి ఉన్నత విద్యలో రాణించి తమ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి పేదలకు అండగా నిలవాలని కోరారు.విద్యార్థులను ప్రోత్సహించడం, వారి విజయాలను గుర్తించి గౌరవించడం ద్వారా ఇతర విద్యార్థుల్లోనూ చదువుపై ఆసక్తి, పోటీతత్వం పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించేందుకు అఖిల రాజ్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, మాజీ సర్పంచ్ కరుణాకర్, కొత్తపల్లి ఉప సర్పంచ్ స్వామి, అఖిల రాజ్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు దాతర్ పల్లి భాస్కర్, ఆర్గనైజర్ శ్రవణ్, బీఆర్ఎస్ నాయకులు మల్లేశం, అశోక్, గ్రామస్తులు ప్రశాంత్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ జనంతో రాలిగా వెళ్లి నామినేషన్ వేసిన ఎంపీటీసీ అభ్యర్థి

**నంద్యాలపాములపాడు అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):** పాములపాడు మండలంలోని, జూటూరు 1 టిడిపి అభ్యర్థి టేకూరి.రామ సుబ్బమ్మ ఆమె కుమారుడు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు, మండల కన్వీనర్ జి. రవీంద్రారెడ్డి, మండల నాయకులతో, రెండు గ్రామాల నాయకులతో, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది. మొదట ఎంపీటీసీ అభ్యర్థి టేకూరి రామసుబ్బమ్మ, ఆమె కుమారుడు సింగపూర్ డాక్టర్ టేకూరి. నాగేష్ లు నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి కోల్సు ఆనందపురం గ్రామంలోని చర్చిలో ప్రార్థన, జూటూరు దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి నామినేషన్ కి బయలుదేరడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమాజ సేవకుడు & వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మా కుటుంబం గత 40 సంవత్సరాలుగా ప్రజాసేవ కొరకు నిరంతరం కృషి చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు జూటూరు, కోల్స్ అనంతపురం గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఎంపీటీసీ అభ్యర్థి మా అమ్మ టేకూరి రామసుబ్బమ్మకు ప్రతి ఒక్కరు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. అదేవిధంగా మండలంలోని మిగతా 11 స్థానాలలో టిడిపి ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించి, పాములపాడు మండల అధ్యక్షురాలుగా ఎంపిక చేయాలన్నారు. మా కుటుంబాన్ని గెలిస్తే మండల ప్రజలందరి రుణం తీర్చుకోవడానికి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. బుధవారం పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో, నామినేషన్లు వేయడానికి వచ్చిన వేలాది మంది ప్రజలకు శ్రీ నారాయణరెడ్డి డిగ్రీ కాలేజ్ దగ్గర మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు మంచి భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు భోజన వసతి కల్పించినందుకు అందరూ సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. ఇంత పెద్ద ఎత్తున మండల ప్రజలకు భోజన ఏర్పాట్లు చేసిన గొప్ప మనసున్న మారాజుగా పేరు ప్రఖ్యాతలు పొందారు.

ఈ కార్యక్రమంలో జూటూరు, కోల్స్ ఆనందపురం గ్రామాల నాయకులు నాయిని మధుసూదన్ రావు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.






## వైఎస్సార్సీపీ జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ వేసిన వేల్పుల



**పాములపాడు అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):** నంద్యాల జిల్లాపాములపాడు మండల వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థిగా వేల్పుల జైపాల్, మండల నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది. జడ్పిటిసి అభ్యర్థి వేల్పుల జయపాల్ కు సపోర్టుగా నెత్తి కొప్పుల అరుణమ్మ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి వేల్పుల జయపాల్ మాట్లాడుతూ పాములపాడు మండలం ప్రజలు ప్రతి ఒక్కరూ ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. జిల్లా పరిషత్తు నిధులతో పాములపాడు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాములపాడు మండల నాయకులు గట్టు శంకర్ గౌడ్, మహానంది రెడ్డి, గద్దరాల శంకర్ గౌడ్, ఎల్ల గౌడు, మద్దూరు జబ్బార్, కాంచానం వేణు గోపాల్, శ్రీనివాసులు గౌడ్, లింగం, వినోద్, కృష్ణ, నాగేశ్వరరావు, ఆవుల రాముడు, చాంద్ భాష, బషీర్, జబ్బార్, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట యోధుడికి నీరాజనం

- **పొద్దుటూరు గ్రామంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు**
- **దొరల గుండెల్లో నిద్రపోయిన వీరుడు పండుగల సాయన్న: సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ.**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న శంకర్ పల్లి పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి.**

**శంకర్ పల్లి, అక్టోబర్ 23(ప్రజాక్షేత్రం):** తెలంగాణ గడ్డ మీద దొరల అహంకారాన్ని, భూస్వాముల దోపిడీని ఎదిరించి నిలబడిన మహా యోధుడు, బహుజన వీరుడు, ముదిరాజ్ బిడ్డ పండగల సాయన్న జయంతి వేడుకలను శంకర్ పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలో గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామం మొత్తం కదిలి వచ్చి సాయన్నకు నీరాజనం పలికింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంకర్ పల్లి పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ, ఉప సర్పంచ్ కావేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కటిక శ్రీనివాస్, వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, కోటి ప్రశాంత్, ఉమ్మెత్తల శ్వేత, వినోద్ కుమార్, నట్టల అనిత, రమేష్, కావేలి తిరుపతి రెడ్డి, గ్రామ పెద్దలు కావేలి జంగారెడ్డి, పులకండ్ల రఘుపతి రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పండగల సాయన్న చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో, కోలాటాలతో సాయన్నకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం అందరూ కలిసి సాయన్న అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.

**పి.ఏ.సీ.ఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ**

"తెలంగాణ చరిత్రలో పండగల సాయన్న పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. నిజాం కాలంలో దొరలు, భూస్వాములు పేద ప్రజలను పీడిస్తున్న సమయంలో వారికి అండగా నిలబడి తిరుగుబాటు చేసిన గొప్ప యోధుడు సాయన్న. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. సాయన్న లాంటి యోధుల త్యాగాల వల్లే నేడు తెలంగాణలో మనం స్వేచ్ఛగా బతుకుతున్నాం. నేటి యువత సాయన్న పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి.




రాష్ట్ర ప్రభుత్వం సాయన్న జయంతిని అధికారికంగా జరుపుతుండటం గర్వకారణం. పొద్దుటూరు గ్రామం ఇలా ఐక్యంగా జయంతి జరుపుకోవడం చాలా గొప్ప విషయం" అని అన్నారు.

సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహ మాట్లాడుతూ "దొరల గుండెల్లో నిద్రపోయిన వీరుడు పండుగల సాయన్న. దొరలను చూస్తేనే ప్రజలు భయపడే రోజుల్లో, దొరల గడీలపై దాడి చేసి పేదల పక్షాన నిలబడ్డ ధీరుడు సాయన్న. ఆయన ముదిరాజ్ సమాజం గర్వించదగ్గ బిడ్డ మాత్రమే కాదు, యావత్ తెలంగాణ జాతి గర్వించదగ్గ వీరుడు. ఆయన జయంతిని మా గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించుకోవడం మాకు గర్వకారణం. సాయన్న ఆశయాలను, ఆయన పోరాట స్ఫూర్తిని మా గ్రామ యువతకు తెలియజేస్తాం. ప్రతి ఏటా ఇదే విధంగా ఘనంగా నిర్వహిస్తాం" అని ఉద్వేగంగా మాట్లాడారు.

ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ "పండగల సాయన్న తెలంగాణ బహుజన చరిత్రకు ప్రతీక. ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి. ఆయన త్యాగాన్ని నేటి తరానికి తెలియజేయాలి. పొద్దుటూరు గ్రామం ఎప్పుడూ ఐక్యంగా ఉంటుంది, ఇలాంటి మహనీయుల జయంతులను కలిసికట్టుగా జరుపుకుంటుంది" అని అన్నారు.ఈ కార్యక్రమం పొద్దుటూరు గ్రామ ఐక్యతకు, బహుజన చైతన్యానికి నిదర్శనంగా నిలిచిందని గ్రామ పెద్దలు కొనియాడారు. చివరగా జై తెలంగాణ, జై సాయన్న, జై ముదిరాజ్ అంటూ నినాదాలతో వేడుకలు ముగిశాయి.

# పేదల గుండెల్లో సాయన్న.. చరిత్ర పుటల్లో ఎందుకీ మౌనం?

- **అధికారుల చరిత్రే చరిత్రా? అణగారిన ప్రజల గాథలకు విలువ లేదా?**
- **పండుగల సాయన్న జీవితంపై సమగ్ర పరిశోధన ఎప్పుడు?**




ప్రజల గుండెల్లో నిలిచిన పేరు పండుగల సాయన్న. కానీ ఆ పేరు చరిత్ర పుటల్లో ఎంత బలంగా నిలిచింది? పేదల పక్షాన నిలిచిన వాడిగా జానపద గాథలు స్మరించుకునే ఈ వ్యక్తి గురించి సమాజానికి తెలిసింది ఎంత? తెలుసుకోవాల్సింది ఎంత? పరిశోధన చేయాల్సిన బాధ్యత ఉన్న సంస్థలు ఇప్పటివరకు ఏం చేశాయి? ఇవి సాధారణ ప్రశ్నలు కావు. మన చరిత్ర రచన ఎవరికి ప్రాధాన్యం ఇస్తోంది, ఎవరిని విస్మరిస్తోంది అన్న విషయాన్ని నిలదీసే ప్రశ్నలు. రాజుల చరిత్రకు పుటలు.. ప్రజా వీరుల గాథలకు నిర్లక్ష్యమా? అధికారంలో ఉన్న వారి విజయాలు శాసనాల్లో నమోదవుతాయి. సంపన్నుల దానధర్మాలు ప్రశంసలందుకుంటాయి. పాలకుల పాలనపై గ్రంథాలు వెలువడతాయి. మరి పేదల బాధను తన కథలో కేంద్రంగా చేసుకున్న ప్రజా వీరుల గాథలకు తగిన స్థానం ఎందుకు దక్కడం లేదు? పండుగల సాయన్న విషయంలో ఈ ప్రశ్నను తప్పించుకోలేం. ఆయన గురించి ప్రచారంలో ఉన్న కథనాలు పేదలకు అండగా నిలవడం, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం, అన్యాయాన్ని ఎదిరించడం వంటి అంశాలను ముందుకు తెస్తాయి. ఈ గాథల వెనుక ఉన్న వాస్తవాలను పరిశోధించకుండా వాటిని పక్కన పెట్టడం ఎంతవరకు సమంజసం? ప్రజల జ్ఞాపకాన్ని చరిత్ర పరిశోధనకు అర్థమైన ఆధారంగా చూడలేని దృష్టికోణాన్ని ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది. సాయన్నను కీర్తించడం కాదు.. ఆయన చరిత్రను వెలికితీయాలి పండుగల సాయన్నను ప్రజలు ఎలా గుర్తుంచుకుంటున్నారు? ఆయన జీవించిన కాలం ఏది? ఆయన గురించి ప్రాచీనమైన కథనాలు ఎక్కడ లభిస్తున్నాయి? ఆయన పేరుతో ప్రచారంలో ఉన్న గేయాలు, కథలు ఎప్పుడు రూపుదిద్దుకున్నాయి? వాటిలో చారిత్రకంగా నిర్ధారించగల అంశాలేవి? ఇవన్నీ పరిశోధనతో తేలాల్సిన ప్రశ్నలు. జానపద గాథల్లో వినిపించే ప్రతి అంశాన్ని నిర్ధారిత చరిత్రగా ప్రకటించడం సరికాదు. అదే సమయంలో రాతపూర్వక ఆధారాలు పరిమితంగా ఉన్నాయనే కారణంతో ప్రజల మౌఖిక సంప్రదాయాన్ని విస్మరించడం కూడా సరికాదు. సాయన్నను గుడ్డిగా మహిమాపరచడం అవసరం లేదు; ఆధారాలతో పరిశోధించి ఆయనకు చరిత్రలో తగిన స్థానం కల్పించడం అవసరం. పేదవాడి కన్నీటికి విలువ ఇచ్చిన కథ ఎందుకు తరతరాలకు చేరింది? ఒక వ్యక్తి పేరు తరతరాలుగా ప్రజల మాటల్లో నిలవడం వెనుక సామాజిక అనుభవాలు, విశ్వాసాలు, ఆకాంక్షలు ఉంటాయి. పండుగల సాయన్న కథల్లో పేదలకు సహాయం, వివాహాల కోసం ఇబ్బందులు పడే కుటుంబాలకు అండ, అధికార దర్పాన్ని ఎదిరించడం వంటి అంశాలు వినిపిస్తాయి. ఈ కథనాలు ఎంతవరకు చారిత్రకంగా నిర్ధారించగలమన్నది ఒక ప్రశ్న. ప్రజలు వాటిని ఎందుకు గుర్తుంచుకున్నారన్నది మరో కీలక ప్రశ్న. పేదవాడికి సహాయం చేయడం అసాధారణంగా మారిన సమాజంలో సహాయకుడి కథ ఎందుకు వీరగాథగా మారుతుంది? న్యాయం పొందడం కష్టమైన చోట న్యాయం కోసం నిలిచిన వ్యక్తి ఎందుకు ప్రజా స్మృతిలో నిలుస్తాడు? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతకడం సాయన్న చరిత్రను అధ్యయనం చేయడంలో అంతర్భాగం. ప్రజల చరిత్రను ఎవరు రాయాలి? చరిత్ర అంటే రాజవంశాల వరుసలు, యుద్ధాల వివరాలు, పాలకుల విజయాల జాబితా మాత్రమే కాదు. సమాజపు అడుగుభాగంలో జీవించిన ప్రజల అనుభవాలు, పేదల పోరాటాలు, అణగారిన వర్గాల ఆశలు, స్థానిక సమాజాల్లో పుట్టిన ప్రతిఘటనలూ చరిత్రలో భాగమే. కానీ ఈ అనుభవాలు చాలాసార్లు అధికారిక పత్రాల్లో పూర్తిగా కనిపించవు. అవి జానపద గేయాల్లో, కథల్లో, కళాకారుల ప్రదర్శనల్లో, కుటుంబాల జ్ఞాపకాల్లో జీవిస్తుంటాయి. పండుగల సాయన్నకు సంబంధించిన సంప్రదాయాలను సేకరించి, వాటి మూలాలను పరిశీలించి, ప్రాంతాలవారీగా పోల్చి, ఆధారాలను శాస్త్రీయంగా విశ్లేషించాలి. ఏ కథనం ఎక్కడి నుంచి వచ్చింది? ఏ వివరాలు ఒకేలా ఉన్నాయి? ఏవి కాలక్రమంలో మారాయి? ఏ అంశాలకు స్వతంత్ర ఆధారాలు ఉన్నాయి? పరిశోధన ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. ప్రభుత్వాలకూ పరిశోధనా సంస్థలకూ సూటి ప్రశ్నలు పండుగల సాయన్నపై సమగ్ర పరిశోధన కోసం ప్రత్యేక అధ్యయన కార్యక్రమం చేపట్టలేమా? విశ్వవిద్యాలయాల్లో పరిశోధకులను ప్రోత్సహించలేమా? స్థానిక చరిత్రకారులు, జానపద కళాకారులు, భాషా పరిశోధకులు, సామాజిక శాస్త్రవేత్తలతో కలిసి ఆధారాల సేకరణ చేపట్టలేమా? ఆయన గురించి ప్రచారంలో ఉన్న గేయాలు, కథనాలు, పాత పుస్తకాలు, పత్రాలు, మౌఖిక సంప్రదాయాలను భద్రపరిచి ప్రజలకు అందుబాటులో ఉంచలేమా? ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సింది కేవలం ప్రభుత్వం మాత్రమే కాదు; చరిత్ర పరిశోధనకు బాధ్యత వహించే విద్యా సంస్థలు, సాంస్కృతిక సంఘాలు, ప్రజాప్రతినిధులు కూడా. జయంతులు, సభలు, స్మారక కార్యక్రమాలతోనే బాధ్యత ముగిసిపోదు. ఒక ప్రజా వీరుడి పేరు మీద వేడుక నిర్వహించడం కంటే, ఆయన జీవితానికి సంబంధించిన ఆధారాలను వెలికితీయడం గొప్ప పని. స్మారకాలు తర్వాతైనా కట్టవచ్చు.. పరిశోధన మాత్రం ఇప్పుడే మొదలుకావాలి పండుగల సాయన్న పేరుతో స్మారకాలు నిర్మించడం, విగ్రహాలు ఏర్పాటు చేయడం, కార్యక్రమాలు నిర్వహించడం గురించి చర్చ జరగవచ్చు. కానీ వాటికి ముందుగా ఆయన చరిత్రను పరిశోధించడం అత్యవసరం. ఆధారాలు సేకరించాలి. గాథలను నమోదు చేయాలి. వాటిని పాడే కళాకారులకు గుర్తింపు ఇవ్వాలి. భిన్నమైన కథనాలను పోల్చాలి. నిర్ధారిత వాస్తవాలను, ప్రజల విశ్వాసాలను, ఇంకా నిర్ధారణ కాని అంశాలను స్పష్టంగా వేరు చేయాలి. చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వంచించకూడదు; ప్రజల భావోద్వేగాలను ఆధారాలు లేని ప్రకటనలకు ఉపయోగించకూడదు. నిజాయితీతో కూడిన పరిశోధనే సాయన్నకు తగిన గౌరవం. సాయన్న గాథ నేటికీ ఎందుకు అవసరం? పేదరికం, అప్పుల భారం, వివాహ ఖర్చులు, విద్యావైద్య వ్యయాలు నేటికీ అనేక కుటుంబాలను కుంగదీస్తున్నాయి. సమాజంలో బలహీనుడికి న్యాయం అందకపోతే, అతని సమస్యలను వినేవారు లేకపోతే, ప్రజలు న్యాయం కోసం ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని వెతుకుతారు. పండుగల సాయన్న గాథల నుంచి సమాజం గ్రహించాల్సిన ప్రధాన సందేశం ఇదే: పేదవాడి గౌరవం తక్కువ కాదు; న్యాయం కొద్దిమందికి మాత్రమే పరిమితం కాకూడదు; సహాయం దయగా కాకుండా సామాజిక బాధ్యతగా మారాలి. ప్రజా వీరుడి జ్ఞాపకాన్ని నిజంగా గౌరవించాలంటే, ఆయన పేరును మాత్రమే పలకడం సరిపోదు. ఆయన గాథలు ముందుకు తెచ్చే సామాజిక ప్రశ్నలకు సమాధానాలు వెతకాలి. ముగింపు: చరిత్ర మౌనంగా ఉంటే ప్రశ్నించడం ప్రజల హక్కు పండుగల సాయన్న చరిత్రపై పూర్తి నిర్ధారణకు రావాలంటే మరింత పరిశోధన అవసరం. ఈ వాస్తవాన్ని అంగీకరిస్తూనే ఒక ప్రశ్నను గట్టిగా అడగాలి: ప్రజల జ్ఞాపకాల్లో నిలిచిన ఒక పేరును ఆధారాలతో పరిశీలించడానికి మనం ఎందుకు ఆలస్యం చేయాలి? చరిత్రలో ఇప్పటికే స్థానం సంపాదించినవారిని మళ్లీ మళ్లీ అధ్యయనం చేయడం ఎంత అవసరమో, పక్కకు నెట్టబడిన ప్రజా గాథలను పరిశీలించడం కూడా అంతే అవసరం. చరిత్ర ఎవరి సొత్తూ కాదు. అది అధికారులకే పరిమితమైన ఆస్తి కాదు. ప్రజల అనుభవాలు, పోరాటాలు, జ్ఞాపకాలు కూడా దాని అంతర్భాగమే. పండుగల సాయన్నకు కావాల్సింది ఆధారాలు లేని ఆకాశానికెత్తే ప్రశంసలు కాదు, ఆధారాలతో కూడిన పరిశోధన, నిజాయితీగల చరిత్ర రచన, ప్రజా చరిత్రలో సముచిత స్థానం. ఆ పని ఎప్పుడు ప్రారంభమవుతుంది? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలదే.



ఎం రవీందర్
సీనియర్ జర్నలిస్ట్
790150 3777

# నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం

- **దసరా సెలవులు ముగిశాయి.. బడిబాట పట్టనున్న విద్యార్థులు**
- **- నిర్దేశిత సమయాల్లో పాఠశాలల నిర్వహణ**
- **విద్యార్థుల హాజరుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి**
- **నాణ్యమైన విద్యాబోధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**
- **పెద్దేముల్ మండల ఎంఈఓ పి. నర్సింగ్ రావు**

**పెద్దేముల్, అక్టోబర్ 23(ప్రజాక్షేత్రం):** దసరా సెలవులు ముగియడంతో పెద్దేముల్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు నేటి నుంచి పునఃప్రారంభం కానున్నాయని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పి.నర్సింగ్ రావు తెలిపారు. ప్రభుత్వ, విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుంచి 22వ తేదీ వరకు ప్రకటించిన దసరా సెలవులు ముగియడంతో పాఠశాలల్లో తిరిగి విద్యాబోధన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ముఖ్యంగా పెద్దేముల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు నిర్దేశిత పాఠశాల సమయాల ప్రకారం పనిచేస్తాయని ఎంఈఓ స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు.సెలవుల అనంతరం పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థులు తిరిగి చదువుపై దృష్టి సారించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని ఎంఈఓ విజ్ఞప్తి చేశారు.విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు.పిల్లల హాజరు, చదువుపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని సూచించారు.




ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని, తరగతి గది బోధనతో పాటు విద్యార్థుల ప్రగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఎంఈఓ సూచించారు.విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

# అభివృద్ధి ముసుగులో అన్నదాతకు అన్యాయమా?

- **ఆలూరు భూసేకరణ.. రైతుల భవిష్యత్తుకు భరోసా ఎక్కడ?**
- **చేవెళ్ల మండలంలో 1,248 ఎకరాలకుపైగా భూముల వ్యవహారం..**
- **వందలాది రైతుల హక్కులు, పరిహారం, పునరావాసంపై సమాధానాల కోసం ఎదురుచూపులు**



వికారాబాద్-రంగారెడ్డి ప్రాంతం అభివృద్ధి అవసరమే.. పరిశ్రమలు రావాలి.. ఉపాధి అవకాశాలు పెరగాలి.. ప్రభుత్వ ఆదాయం పెరగాలి.. కానీ ఈ అభివృద్ధి కోసం భూమిని కోల్పోయే రైతు కుటుంబాల భవిష్యత్తుకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలి. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామ పరిధిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం చేపట్టినట్లు వార్తల్లో వెల్లడైన భూసేకరణ వ్యవహారం ఇప్పుడు అనేక ప్రశ్నలను ముందుకు తెస్తోంది. ఎంత భూమి సేకరిస్తున్నారు? ఎంతమంది రైతులు ప్రభావితమవుతున్నారు? అసలు భూములపై చట్టబద్ధమైన హక్కులు ఎవరివి? ప్రభుత్వం ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చింది? పరిహారం ఎంత? రైతుల అభ్యంతరాలను అధికారులు పరిగణనలోకి తీసుకున్నారా? ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ఈ వ్యవహారంలో ఏ చర్యలు తీసుకున్నారు? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లభించాల్సిన అవసరం ఉంది.

**1,248 ఎకరాలకుపైగా భూమి.. రైతుల్లో ఆందోళన**

ఆలూరు-1, ఆలూరు-2, ఆలూరు-3 రెవెన్యూ పరిధుల్లో సుమారు 1,248 ఎకరాల 22 గుంటల భూమిని పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం సేకరించే ప్రక్రియకు సంబంధించిన ప్రకటనలు వెలుబడ్డాయి. ఈ భూముల వ్యవహారంలో సుమారు 350 నుంచి 360 మందికి పైగా రైతుల భూములు ఇందులో ఉన్నట్లు ప్రకటనలో ఉంది. అయితే ఈ సంఖ్యను తుది అధికారిక రైతుల జాబితాతో సరిపోల్చాల్సి ఉంది. ప్రతి రైతుకు చెందిన భూమి ఎంత? ఏ సర్వే నంబరులో ఎంత విస్తీర్ణం ఉంది? ఎవరి పేరుపై రెవెన్యూ రికార్డులు ఉన్నాయి? ఎవరెవరు సాగు చేస్తున్నారు? ఎంత భూమిపై వివాదాలున్నాయి? ఈ వివరాలు ప్రజలకు అందుబాటులోకి రావాలి. రైతుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాల్లో గణాంకాలు అస్పష్టంగా ఉండకూడదు. భూమి కోల్పోయే కుటుంబాల సంఖ్యను అంచనాలతో కాకుండా, సర్వే నంబర్ల వారీగా అధికారిక రికార్డుల ఆధారంగా ప్రకటించాలి.

**నోటిఫికేషన్ నుంచి భూస్వాధీనం వరకు.. ప్రతి దశలో పారదర్శకత అవసరం**

ఆలూరు భూముల సేకరణకు సంబంధించి 2026 మార్చిలో నోటిఫికేషన్ వెలువడినట్లు వార్తలు వచ్చాయి. అలాగే అక్టోబర్ 3, 2026 తేదీతో సంబంధిత గెజిట్ ప్రకటన, రెవెన్యూ అధికారుల ఫైల్ నంబర్ల ప్రస్తావన అక్టోబర్‌లోని కొన్ని కథనాల్లో కనిపించింది. కలెక్టర్ కార్యాలయానికి సంబంధించిన T1/447/2026, చేవెళ్ల ఆర్డీవో కార్యాలయానికి సంబంధించిన B/495/2026 ఫైల్ నంబర్లు ప్రస్తావించబడ్డాయి. ఈ వివరాల పూర్తి అధికారిక కాపీలు, నోటిఫికేషన్‌లో పేర్కొన్న చట్టపరమైన నిబంధనలు, అభ్యంతరాల స్వీకరణ గడువు, తదుపరి ఉత్తర్వులు ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ప్రాథమిక నోటిఫికేషన్ ఇవ్వడం, అభ్యంతరాలను పరిశీలించడం, తుది ప్రకటన జారీ చేయడం, పరిహారం నిర్ణయించడం, భూమిని స్వాధీనం చేసుకోవడం వేర్వేరు దశలు. ఈ దశల్లో ఏది పూర్తయింది? ఏది పెండింగ్‌లో ఉంది? అనే వివరాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలి. నోటిఫికేషన్ వెలువడిందంటే రైతుల భూములన్నీ ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు కాదు. అలాగే ప్రక్రియ ప్రారంభమైందని చెప్పి రైతుల అభ్యంతరాలను విస్మరించడానికి కూడా వీల్లేదు.

**వక్ఫ్ భూములా? రైతుల సాగు భూములా? హక్కుల వివాదానికి పరిష్కారం ఏది?**

ఆలూరు భూముల వ్యవహారంలో అత్యంత కీలకమైన అంశం యాజమాన్య హక్కులు. కొన్ని ఈ భూములను వక్ఫ్ భూములుగా పేర్కొంటున్నట్లు, మరోవైపు రైతులు చాలా కాలంగా సాగు చేస్తున్నట్లు ప్రస్తావన ఉంది. కొన్ని కుటుంబాలు తమ పూర్వీకుల కాలం నుంచి భూములను సాగు చేస్తున్నామని చెబుతున్నట్లు కథనాలు వెల్లడించాయి. అయితే దీర్ఘకాలంగా సాగు చేయడం ఒక్కటే ప్రతి సందర్భంలో యాజమాన్య హక్కుకు తుది ఆధారం కాదు. అదే సమయంలో ఏదైనా రికార్డులో వక్ఫ్ భూమిగా నమోదైందని చెప్పడం ఒక్కటే రైతుల వ్యక్తిగత హక్కులను నిర్ధారించడానికి లేదా తిరస్కరించడానికి సరిపోదు. భూమి యాజమాన్య రికార్డులు, పహాణీలు, పట్టాదారు పాస్‌బుక్కులు, ఇనాం రికార్డులు, ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికెట్లు, సంబంధిత గెజిట్ నోటిఫికేషన్లు, కోర్టు ఉత్తర్వులను సర్వే నంబర్ల వారీగా పరిశీలించాలి. హక్కుల వివాదాన్ని పరిష్కరించకుండా భూసేకరణ ప్రక్రియను ముందుకు తీసుకెళితే భవిష్యత్తులో మరిన్ని న్యాయ వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. రైతుల హక్కులను రక్షించడం, చట్టబద్ధమైన భూసేకరణను నిర్వహించడం రెండూ ప్రభుత్వ బాధ్యతలే.

**హైకోర్టు ఉత్తర్వులు.. భూసేకరణపై వాటి ప్రభావం ఏమిటి?**

2026 ఏప్రిల్ 17న తెలంగాణ హైకోర్టు ఆలూరు-II, ఆలూరు-III సహా కొన్ని భూములకు సంబంధించిన వక్ఫ్ గెజిట్ వివాదాలపై ఉమ్మడి ఉత్తర్వు ఇచ్చినట్లు అందుబాటులో ఉన్న న్యాయ సమాచారం సూచిస్తోంది. ఆ కేసుల్లో 1989 నాటి వక్ఫ్ గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేసిన పిటిషనర్ల వాదనలు, ఆక్యుపెన్సీ రైట్స్ సర్టిఫికెట్ల దరఖాస్తుల పరిశీలన వంటి అంశాలు ప్రస్తావించబడ్డాయి. సంబంధిత ఉత్తర్వుల్లో పాత గెజిట్, మెమోపై నిర్ణయాలు తీసుకోవడంతో పాటు ORC దరఖాస్తులను పునఃపరిశీలించే అంశం కూడా ఉంది. ఈ తీర్పు ప్రాధాన్యాన్ని తక్కువగా చూడలేం. అయితే ఆ తీర్పు ప్రతి రైతుకూ స్వయంచాలకంగా యాజమాన్య హక్కు కల్పించిందని లేదా కొత్త పారిశ్రామిక పార్కు కోసం చేపట్టిన మొత్తం భూసేకరణను రద్దు చేసిందని నిర్ధారణ లేకుండా చెప్పడం సరికాదు. హైకోర్టు ఉత్తర్వుల పూర్తి పాఠాన్ని పరిశీలించి, ఏ సర్వే నంబర్లకు అవి వర్తిస్తాయి? కొత్త నోటిఫికేషన్‌పై వాటి ప్రభావం ఏమిటి? రెవెన్యూ అధికారులు ORC దరఖాస్తులపై ఏమి నిర్ణయించారు? అనే అంశాలపై ప్రభుత్వం అధికారిక వివరణ ఇవ్వాలి.

**పరిహారం.. రైతుల డిమాండ్‌కు ప్రభుత్వం సమాధానం చెప్పాలి**

ఆలూరు రైతులు ఎకరాకు రూ.50 లక్షల పరిహారంతో పాటు 1,000 గజాల స్థలం ఇవ్వాలని కోరినట్లు ఒక వార్తా కథనంలో ప్రస్తావన ఉంది. ఇది రైతుల డిమాండ్ మాత్రమే; ప్రభుత్వం అంగీకరించిన తుది పరిహారం అని భావించరాదు. భూమి సేకరణలో పరిహారం నిర్ణయించేటప్పుడు వర్తించే చట్టం, భూమి మార్కెట్ విలువ, భూమి స్వభావం, చట్టబద్ధమైన అదనపు ప్రయోజనాలు, ఆస్తుల విలువ, అర్హతలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. రైతులందరికీ ఒకే రేటు వర్తిస్తుందా? సాగు భూమి, నివాస స్థలం, ఇతర వర్గీకరణలకు వేర్వేరు నిబంధనలు ఉంటాయా? భూమిపై వివాదం ఉన్నవారి పరిహారం ఎలా నిర్వహిస్తారు? పరిహారం అందించేలోపు రైతులు సాగు కొనసాగించవచ్చా? భూమి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, కౌలుదారులు, ఇతర జీవనాధార వర్గాలకు ఎలాంటి చట్టబద్ధమైన ప్రయోజనాలు వర్తిస్తాయి? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి. పరిహారం ఎంత ఇస్తామనే విషయాన్ని చివరి దశ వరకు గోప్యంగా ఉంచడం అనుమానాలకు తావిస్తుంది. ప్రతిపాదిత పరిహార విధానాన్ని ముందుగానే ప్రజలకు వివరించి, అభ్యంతరాలు స్వీకరించడం పారదర్శక పాలనకు గుర్తు.

**ముఖ్యమంత్రి పాత్ర.. నిర్ణయం ఎవరిది?**

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి, పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, భూసేకరణ విధానాల అమలులో ప్రభుత్వానికి కీలక బాధ్యత ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆలూరు భూసేకరణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారా? మంత్రివర్గం లేదా సంబంధిత శాఖ ఈ ప్రాజెక్టును ఆమోదించిందా? ఏదైనా ప్రత్యేక జీఓ జారీ అయిందా? అనే ప్రశ్నలకు పత్రాధారాలతో సమాధానం రావాలి. ఇప్పటివరకు పరిశీలించిన సమాచారం ఆధారంగా ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా ఇచ్చిన ప్రత్యేక ఆదేశం లేదా సంతకం చేసిన ప్రత్యేక జీఓను నిర్ధారించలేకపోయాం. అందువల్ల ఆయన ఆదేశాల మేరకే భూములు సేకరిస్తున్నారని కానీ, ఆయనకు ఈ వ్యవహారం తెలియదని కానీ ఆధారాలు లేకుండా చెప్పడం తగదు. ప్రభుత్వం చేయాల్సిందల్లా సంబంధిత పరిపాలనా ఉత్తర్వులు, ప్రాజెక్టు ఆమోద పత్రాలు, భూసేకరణ ప్రతిపాదనల వివరాలను వెల్లడించడం. ముఖ్యమంత్రి కార్యాలయం ఈ అంశంపై వివరణ ఇస్తే రైతుల్లో నెలకొన్న అనిశ్చితి కొంతవరకు తొలగుతుంది. ప్రజాస్వామ్యంలో పెద్ద ప్రాజెక్టులపై ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యతను పాలకులు తప్పించుకోలేరు.

**ఎమ్మెల్యే బాధ్యత.. రైతుల గొంతుకగా నిలుస్తారా?**

చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలె యాదయ్య ఈ ప్రాంత ప్రజలకు ఎన్నికైన ప్రతినిధి. భూములు కోల్పోయే రైతుల సమస్యలపై ఆయనకు ప్రత్యేక బాధ్యత ఉంది. రైతుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారా? కలెక్టర్, ఆర్డీవో, పరిశ్రమల శాఖ అధికారులతో సమావేశమయ్యారా? రైతుల భూముల హక్కుల వివాదాన్ని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారా? పరిహారం, పునరావాసం, స్థానిక యువతకు ఉపాధి కల్పనపై ఏవైనా ప్రతిపాదనలు చేశారా? ఈ ప్రశ్నలకు ఆయన కార్యాలయం సమాధానం ఇవ్వాలి. ఎమ్మెల్యే పాత్రను కేవలం సభల్లో చేసే ప్రకటనలతో అంచనా వేయలేం. రైతుల సమస్యపై చేసిన అధికారిక లేఖలు, సమావేశాల వివరాలు, ప్రభుత్వ స్పందన, అమలులోకి వచ్చిన నిర్ణయాల ఆధారంగా మాత్రమే ఆయన చర్యలను అంచనా వేయాలి. రైతులు భూములు కోల్పోతున్నప్పుడు వారి తరఫున అధికారులతో మాట్లాడటం, న్యాయమైన పరిష్కారం కోసం ప్రయత్నించడం ప్రజాప్రతినిధి విధి. అదే సమయంలో ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే రైతులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించడం కూడా సరికాదు. నిజాలు వెలుగులోకి రావాలి; బాధ్యత ఎవరిదో రికార్డులే చెప్పాలి.

**ఎంపీ పాత్ర.. పార్లమెంటు నుంచి ప్రభుత్వ కార్యాలయాల వరకు**

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా ఆలూరు భూసేకరణపై తన వైఖరిని స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది. గతంలో రైతుల భూముల సమస్యలపై ఆయన చేసిన వ్యాఖ్యల గురించి వార్తలు వచ్చినప్పటికీ, అవే ఆలూరు భూసేకరణపై ఆయన నిర్దిష్ట చర్యలకు సాక్ష్యంగా పరిగణించలేం. ఆలూరు రైతుల తరఫున ఆయన ఏదైనా అధికారిక వినతిపత్రం ఇచ్చారా? రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారా? సంబంధిత మంత్రిత్వ శాఖ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారా? పార్లమెంటులో ప్రశ్న అడిగారా? రైతుల హక్కుల వివాదంపై న్యాయపరమైన స్పష్టత కోరారా? అనే అంశాలకు అధికారిక ఆధారాలు అవసరం. ఎంపీకి ఉన్న రాజ్యాంగబద్ధమైన, పార్లమెంటరీ పాత్రను ఉపయోగించి రైతుల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు. అయితే ఏ చర్య తీసుకున్నారో తెలియకుండా ఆయనకు కితాబు ఇవ్వడం లేదా విమర్శించడం తగదు. ప్రజాప్రతినిధుల పనితీరు విషయంలో ప్రశంసలకంటే పత్రాలు, ఫలితాలే ముఖ్యమైనవి.

**పరిశ్రమలు రావాలి.. కానీ రైతుల జీవితాలు బలికాకూడదు**

పారిశ్రామిక పార్కులు ఏర్పడితే పెట్టుబడులు రావచ్చు. స్థానిక యువతకు ఉద్యోగాలు లభించవచ్చు. రహదారులు, విద్యుత్, రవాణా వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడవచ్చు. ప్రభుత్వానికి ఆదాయం పెరగవచ్చు. కానీ పరిశ్రమల అభివృద్ధి వల్ల లభించే ప్రయోజనాలు స్థానిక ప్రజలకు ఎంతవరకు చేరుతాయి? భూములు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఉంటుందా? నైపుణ్య శిక్షణ అందిస్తారా? భూమిలేని వ్యవసాయ కార్మికులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పిస్తారా? అనే అంశాలను కూడా ప్రణాళికలో చేర్చాలి. ఒక రైతు కుటుంబానికి భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదు; అది జీవనాధారం, కుటుంబ భద్రత, పిల్లల చదువు, భవిష్యత్తుపై నమ్మకం. పరిహారం ఇచ్చినంత మాత్రాన వ్యవసాయ జీవన విధానాన్ని కోల్పోయిన కుటుంబానికి అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని భావించకూడదు. భూమికి న్యాయమైన పరిహారం, కుటుంబానికి పునరావాస భరోసా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రాజెక్టు రూపొందితేనే అభివృద్ధి ప్రజలకు చేరుతుంది.

**ప్రభుత్వం వెంటనే వెల్లడించాల్సిన ఎనిమిది అంశాలు**

మొదటిది: ఆలూరు-1, ఆలూరు-2, ఆలూరు-3 పరిధుల్లోని ప్రతి సర్వే నంబరుకు సంబంధించిన భూసేకరణ విస్తీర్ణాన్ని ప్రకటించాలి. రెండోది: ప్రభావిత రైతుల అధికారిక జాబితా, వారి భూముల విస్తీర్ణం, భూముల వర్గీకరణ వివరాలను వెల్లడించాలి. మూడోది: ప్రాథమిక నోటిఫికేషన్, గెజిట్ ప్రకటన, తదుపరి ఉత్తర్వుల పూర్తి కాపీలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. నాలుగోది: భూముల యాజమాన్య వివాదాలు, వక్ఫ్ గెజిట్, ఇనాం రికార్డులు, ORC దరఖాస్తులపై ప్రస్తుత చట్టపరమైన స్థితిని వివరించాలి. ఐదోది: వర్తించే చట్టం ప్రకారం పరిహారం ఎలా లెక్కిస్తారు? ఎప్పుడు చెల్లిస్తారు? అనే అంశాలపై స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి. ఆరోది: భూములు కోల్పోయే కుటుంబాలకు పునరావాసం, వ్యవసాయ కార్మికులకు జీవనోపాధి, అర్హులైన స్థానికులకు ఉపాధి అవకాశాలపై ప్రణాళికను వెల్లడించాలి. ఏడోది: రైతుల అభ్యంతరాలను వినేందుకు ప్రత్యేక ప్రజావినతి సమావేశం నిర్వహించి, ప్రతి అభ్యంతరంపై తీసుకున్న నిర్ణయాన్ని నమోదు చేయాలి. ఎనిమిదోది: ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ ఈ వ్యవహారంలో తీసుకున్న అధికారిక చర్యల వివరాలను ప్రజలకు తెలియజేయాలి.

**రైతుకు న్యాయం జరిగితేనే అభివృద్ధికి అర్థం**

ఆలూరు భూసేకరణ వ్యవహారాన్ని కేవలం పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియగా చూడలేం. ఇది భూమి హక్కులు, రైతుల జీవనాధారం, ప్రభుత్వ పారదర్శకత, ప్రజాప్రతినిధుల బాధ్యతలకు సంబంధించిన ప్రజా ప్రయోజన అంశం. అభివృద్ధిని ఎవరూ వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. కానీ అభివృద్ధి పేరుతో భూములు కోల్పోయే కుటుంబాల ప్రశ్నలను పక్కన పెట్టకూడదు. ప్రభుత్వం చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలి. రైతుల అభ్యంతరాలను వినాలి. హక్కుల వివాదాలను నిష్పక్షపాతంగా పరిష్కరించాలి. పరిహారం, పునరావాసంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలి. ముఖ్యమంత్రి కార్యాలయం, రెవెన్యూ శాఖ, కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మెల్యే, ఎంపీ తమ పరిధిలో తీసుకున్న చర్యలను ఆధారాలతో వెల్లడించాలి. రైతుల పక్షాన నిలబడటం అంటే అభివృద్ధిని అడ్డుకోవడం కాదు; అభివృద్ధి న్యాయంగా, పారదర్శకంగా, మానవీయంగా సాగాలని కోరడం. ఆలూరు రైతులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పరిశ్రమల అభివృద్ధి రాష్ట్రానికి అవసరం.. రైతుల హక్కుల రక్షణ సమాజానికి బాధ్యత. ఈ రెండింటినీ సమన్వయం చేసినప్పుడే నిజమైన ప్రజా అభివృద్ధి సాధ్యమవుతుంది.



ఎం రవీందర్
సీనియర్ జర్నలిస్ట్
790150 3777

# శంకర్ పల్లి డంపింగ్ యార్డు పొగతో ప్రజలు ఉక్కిరిబిక్కిర

- **వాయు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు.**
- **ప్లాస్టిక్ చెత్త తగలబెట్టడంతో విష వాయువులు.**
- **చిన్నపిల్లలు, వృద్ధుల ఆరోగ్యానికి ముప్పు.**
- **చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్.**

**శంకర్ పల్లి, అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి పట్టణంలో ఉన్న డంపింగ్ యార్డు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త నుండి వెలువడుతున్న అధిక పొగతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారు. సాయంత్రం వేళ హైటెన్షన్ విద్యుత్ స్తంభాల మధ్య నుండి దట్టమైన పొగ లేచి మొత్తం ఆకాశాన్ని, గ్రామాన్ని కమ్మేసింది. ఆ పొగ నేరుగా ఇళ్ల వైపు వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్త నుండి నిరంతరం పొగ వెలువడుతుండటంతో పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతోందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా సాయంత్రం, రాత్రి వేళల్లో పొగ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటోందని, తలుపులు, కిటికీలు మూసుకున్నా పొగ ఇళ్లలోకి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. దీని వల్ల ఇళ్లలో ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యంత ప్రమాదకరమైన విషయం ఏమిటంటే, డంపింగ్ యార్డులో సాధారణ చెత్తతో పాటు ప్లాస్టిక్ చెత్తను కూడా కలిపి తగలబెడుతున్నారు. ప్లాస్టిక్ కాలడం వల్ల వెలువడే విష వాయువులు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. డయాక్సిన్, ఫ్యూరాన్ వంటి ప్రమాదకర రసాయనాలు గాలిలో కలిసి క్యాన్సర్, శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులకు కారణమవుతాయని వైద్యులు చెబుతున్నారు. ఆ పొగని పీలిస్తే ఆరోగ్యాలు పాడవుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

ఈ వాయు కాలుష్యం వల్ల ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా ఉన్నవారి ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చాలా మందికి కళ్లు మంటలు, దగ్గు, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, తలనొప్పి వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. పిల్లలు రాత్రంతా దగ్గుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పట్టణంలో రోజురోజుకూ చెత్త పెరిగిపోతున్నా, దానిని శాస్త్రీయ పద్ధతిలో వేరు చేసి రీసైక్లింగ్ చేయకుండా, అలాగే తగలబెట్టి చేతులు దులుపుకుంటున్నారని మండిపడుతున్నారు.ఈ విషయంపై మున్సిపల్ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వెంటనే స్పందించి, డంపింగ్ యార్డులో చెత్త తగలబెట్టడాన్ని నిలిపివేసి, ఆధునిక పద్ధతుల్లో చెత్త శుద్ధి చేపట్టాలని, డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని శంకర్ పల్లి పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.





# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

- **కౌన్సిలర్ లావణ్య లక్ష్మణ్ ఊర్మిళ వెంకట రెడ్డి**

**పటాన్ చెరు, అక్టోబర్ 22(ప్రజాక్షేత్రం):**

పటాన్ చెరు మండలం పెద్ద కంజర్ల నాయకులు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అయిన ఇంద్రేశం మున్సిపాలిటీ, పెద్ద కంజర్ల 2వార్డు కౌన్సిలర్ సారలావణ్య లక్ష్మణ్, 17 వార్డు కౌన్సిలర్ ఊర్మిల వెంకటరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఎస్ కె నసీమా బేగం నవాబ్, ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి జమ్మి ఆకుల అందజేస్తూ అలింగనం చేసుకొని దసరా పండుగ శుభాకాంక్షలు నాయకులు కార్యకర్తలు అభిమానులు శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ ప్రతీకగా నిలుస్తుందని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సిరి సంపదలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాశం వేణుగోపాల్ రెడ్డి ,తూర్పు విష్ణువర్ధన్ రెడ్డి, జొన్నాడ మహేష్, కట్టమీది శంకర్,కొత్త గొల్ల కృష్ణ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/25/A2394